19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 28 జూన్ 2025


# ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థను ఏర్పాటు చేశాం

**-ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 27 :** వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైన్ (ఇంటర్ లింకు లైన్) ద్వారా విద్యుత్ సరఫరా చేసేందు కు ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థను ఏర్పాటు చేశామని జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం తెలిపారు. శుక్రవారం ఎస్ఈ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఉన్నటు వంటి 118 33/11కెవి సబ్‌స్టేషన్‌లో 23 33కెవి లైన్లలో ఇంటర్ లింకింగ్ వ్యవస్థను చేపట్టడం జరిగిందని,(12) 33/11కెవి సబ్ స్టేషన్లలో పనులు కొనసాగుతున్నాయని,తగిన కార్యాచరణ ప్రణాళికాతో ముందుకు వెళ్తున్నామ న్నారు.వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందిస్తు న్నామని,ప్రకృతి వైపరీత్యాల సమయం లో గాని, మెయింటెనెన్స్ సమయంలో గాని, ఇతర కారణాల చేత గాని ఒక లైన్ లో లేదా సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన, నిలుపవలసిన సమయంలో ఆయా లైను లేదా సబ్ స్టేషన్ పరిధిలోగల విద్యుత్ 33కేవీ ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ అనేది ఒక 33/11కేవీ సబ్ స్టేషన్ నుండి మరొక 33/11కేవీ సబ్ స్టేషన్‌కు,అలాగే ఒక 33/11కేవీ సబ్ స్టేషన్ నుండి మరొక 132/33కేవీ సబ్ స్టేషన్ కు, ఇదే విధంగా 33కేవీ లైన్ నుండి మరొక 33కేవీ లైన్ కు మధ్య అనుసంధానంగా ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా -2లో

# హుస్నాబాద్‌లో మంత్రులకు జననీరాజనం

- 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం,150 పడకల ఆసుపత్రి హుస్నాబాద్ కొత్తపల్లి నాలుగు వరుసల రహదారికి శంకుస్థాపన
- హుస్నాబాద్ కు 50 సీట్ల మెడికల్ పీజీ సెంటర్ మంజూరు చేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్న మంత్రులు







**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 27 :** హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గ చిరకాల స్వప్నం అయిన 50 సీట్లు తో కూడిన మెడికల్ పీజీ సెంటర్ ను మంత్రి దామోదర రాజనర్సింహ మంజూరు చేశారు. హుస్నాబాద్ కి పీజీ మెడికల్ సెంటర్ మంజూరు పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. పీజీ మెడికల్ సెంటర్ వల్ల హుస్నాబాద్ హాస్పిటల్ హబ్ గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తారు. అంతకుముందు హుస్నాబాద్ నియోజకవర్గం బస్వాపూర్ గ్రామానికి చేరుకున్న మంత్రులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నేతలు ఘన స్వాగతం పలికారు. బస్వాపూర్ నుండి హుస్నాబాద్ వరకు 15 కిలోమీటర్ల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆద్యంతం జరిగిన ర్యాలీ మంత్రుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. హుస్నాబాద్ వీధుల గుండా సాగిన ర్యాలీ హాస్పిటల్ వరకు జరిగింది.హుస్నాబాద్ లో 82.00 కోట్ల రూపాయలతో 150 పడకల ప్రభుత్వం వైద్యశాల కు మంత్రులు శంకుస్థాపన చేశారు.అనంతరం 11.50 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.హాస్పిటల్ లో నూతనంగా నిర్మించిన ఆపరేషన్ థియేటర్ , ఐసీయూ, ఎన్ బిఎస్ యూ, ఓపీ బ్లాక్, పోస్ట్ నెటల్ వార్డు, ఫార్మసీ , ల్యాబ్ ,ప్రసూతి విభాగాలకు ప్రారంభించారు.77.20 కోట్ల రూపాయలతో కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు ఉన్న రెండు వరుసల రహదారి ని నాలుగు వరుసల రహదారి గా అభివృద్ధి పరుచుటకు (ప్యాకేజీ -2) కు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ లు శంకుస్థాపన చేశారు.అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చిరకాలంగా ఎదురు చూస్తున్న హుస్నాబాద్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నా రు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కేబినెట్ మంత్రుల సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి చేసుకుంటున్నామని శాతవాహన యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ -2లో

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో

# ఘనంగా బోనాల ఉత్సవాలు




**చురకలు ప్రతినిధి కరీంనగర్ జోన్ 27:** బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రానికి ప్రతీకాని మరియు కులమతాలకు అతీతంగా జరుపుకునేటువంటి పండుగని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత మరియు వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటు వంటి అల్ఫోర్స్ బోనం ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లా డారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి బోనాల పండుగ శుభాకాం క్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడమాసంలో జరుపుకునే బోనాల పండుగ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చాలా గొప్పగా వేడుకగా కుటుంబ సభ్యుల మధ్యన దేదీప్యమానంగా జరుపుకుంటారని తెలిపారు. మన రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులో నెలరోజులపాటు తెలుగు ప్రజలందరూ వారి కుటుంబ సభ్యులతో కలిసి బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలుపుతూ ఆషాడమాసంలోని ప్రతి ఆదివారం రోజున వివిధ రూపాలలో మహంకాళి మాతను కొలుస్తారని ఆ సాంప్రదాయాన్ని నేటికీ కొనసాగిస్తూ అమ్మలను గన్న ఆ అమ్మ యొక్క ఆశీస్సులు మనందరి మీద ఉండే విధంగా పూజలు చేస్తారని వారు చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సై తం ఈ సంప్రదాయాన్ని కొనసాగిం చడం అమ్మవారి -2లో

# జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 27 :** స్థానిక సంస్థల్లో జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని మాజీ మంత్రి టి.జీవన్రెడ్డి అన్నారు. శు క్రవారం పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సంస్థాగత బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తసమావేశానికి పిసిసి ఇంచార్జీలు కత్తి వెంకటస్వామి, అంజన్ కుమార్ తో కలసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవ ర్గంలో రెండు మున్సిపాలిటీలు, 5 మండలాల్లో సత్తా చాటుతామన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే నూకపెల్లిలో 4వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టానని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మౌళిక వసతుల కల్పనకు తనవంతుగా కృషి చేసి నిధులు మంజూరు చేయించాన న్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బలంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కదిలించే సత్తా ఎవరికి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎవరి సలహాలు అవసరం లేదన్నారు. తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందా అని భావిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్జోడో యాత్రతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమై అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ -2లో

## ధర్మపురి

## మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్ రావు

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 27 :** ధర్మపురి మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సీడీఎంఏ సూపరెండంట్ గా ఉన్న ఆయన ప్రమోషన్ పై ధర్మపురికి బదిలీ అయ్యారు. అంతకుముందు ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంతో పాటు అన్ని అనుబంధ ఆలయాల్లో పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్, అర్చకులు స్వామివారి శేష వస్త్రం కప్పి సన్మానించారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 27 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎద్ల సందీప్ ఆధ్వర్యంలో ఆరుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఒక లక్ష 17వేల 500 రూపాయలు,శుక్రవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఫ్యాక్స్ ఛైర్మెన్ మరియు జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి,ఫ్యాక్స్ డైరెక్టర్ మీసం రాజం ,మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**మొదటి పేజీ తరువాయి...** నాయకులు, కార్యకర్తలు రాహుల్గాంధీ ఆలోచన విధానంతో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ శంకర్, టి.విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, కొత్త మోహన్, గాజెంగి నందయ్య, జున్ను రాజేందర్, మన్సూర్, గాజుల రాజేందర్, మసక్తి రమేష్, భీరం రాజేష్, బాగోజి ముఖేష్ ఖన్నా, హరికృష్ణ, నేహల్, రఘువీర్ గౌడ్, గుండ మధు, అద్నాన్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో
## ఘనంగా బోనాల ఉత్సవాలు

**మొదటి పేజీ తరువాయి...** ఆశ్శీసులనే అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయమైన బోనాల పండుగను ఘనంగా జరుపుకుని ప్రతి ఇంట సుఖ సంతోషాలతో పాటు ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని పూజలు చేసి అమ్మవారిని ప్రార్థించాలని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రధానంగా విద్యార్థిని ప్రదర్శించినటువంటి భవిష్యవాణి ఆలోచింపజేసింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## రైతుల సమస్యల పరిష్కారానికే పొలంబాట

**చురకలు ప్రతినిధి, జగిత్యాల జూన్ 27:** రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని చేపడుతున్నామని, వంగిన పోల్ లను , లూజ్ లైన్ లను సరిచేస్తున్నామని, మధ్య స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని డివిజినల్ ఇంజనీర్ టెక్నికల్ కె.గంగారం అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తీగల మధ్య అవసరం ఉన్న చోట స్పేసర్స్ పెడుతున్నామని, ఇప్పటివరకు పొలంబాట కార్యక్రమం ద్వారా వంగిన పోల్ లు 327, లూజ్ లైన్లు 570, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెలు 64, మార్చినామని తెలిపారు. రైతులకు మరింత మెరుగైన , నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామని, వారి సమస్యల పరిష్కార ధ్యేయంగా పొలంబాట కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందన్నారు. రైతులకు విద్యుత్ ప్రమాదల పట్ల అవగహన కల్పిస్తున్నామని అన్నారు. విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదన్నారు. వ్యవసాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయాలని, విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయని తెలిపారు.

## ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థను ఏర్పాటు చేశాం

**మొదటి పేజీ తరువాయి....**అందచేయడం సులువుగా ఉంటుందన్నారు.దీనివలన విద్యుత్ వినియోగదారులకు అంతరాయాలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయుటకు వీలు కలుగుతుందన్నారు. తదననుగుణంగా 11కెవి ఇంటర్ లింకింగ్ లైన్ల వ్యవస్థ పై కూడా దృష్టి సారించామని, అవసరమైన లైన్ల ఏర్పాటు చేయడానికి కార్యాచరణ చేపట్టామని తెలిపారు.వినియోగదా రులకు మెరుగైన,నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించే దిశగా కృషి చేస్తున్నామని వివరించారు.

# హుస్నాబాద్‌లో మంత్రులకు జననీరాజనం

**మొదటి పేజీ తరువాయి...** కాలేజి తరగతులు హుస్నాబాద్ లో ఈ సంవత్సరం నుండి ప్రారంభం అవుతున్న సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు.82.00 కోట్ల రూపాయలతో 150 పడకల ఆరోగ్య కేంద్రానికి,77.20 కోట్ల రూపాయలతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుండి నాలుగు వరుసల రహదారి కి ఫేజ్ 2 కు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. నూతనంగా 11.50 కోట్ల రూపాయలు తో నూతనంగా నిర్మించిన 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.తనని గెలిపించిన హుస్నాబాద్ గౌరవాన్ని పెంచుతున్నాని హుస్నాబాద్ ను అభివృద్ధి లో అన్ని రంగాల్లో ముందుంచుతానన్నారు. హుస్నాబాద్ కి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలని కోరారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఇంజినీరింగ్ కాలేజీ ,టూరిజ్ ప్రాజెక్ట్ లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ తెలిపారు.మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ హుస్నాబాద్ కు 50 సీట్ల మెడికల్ పీజీ సెంటర్ ను ప్రకటించారు.తెలంగాణ గొంతు తెలంగాణ హక్కును పార్లమెంట్ లో యావత్ దేశానికి వినిపించిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు.గత 16 నెలల్లో హుస్నాబాద్ అభివృద్ధి ను చూస్తే పొన్నం ప్రభాకర్ ఏ ఒక్క శాఖ ను వదలరు.. నా హుస్నాబాద్ అని అభివృద్ధి నీ ఇక్కడికి తీసుకొస్తారనీ తెలిపారు.నా ప్రజల ఆరోగ్యం నా బాధ్యత నా ప్రభుత్వం బాధ్యత అని ఇక్కడికి పొన్నం ప్రభాకర్ హాస్పిటల్ తెచ్చారన్నారు. సమాజంలో మార్పు రావాలంటే విద్యా, వైద్యం,నైపుణ్యం ఉండాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం లో 16 నర్సింగ్ కాలేజీలు మంజూరు చేశామని అంతర్జాతీయ స్థాయిలో మన ఆడ బిడ్డలు నర్స్ లు ,డాక్టర్ లు ఉండాలని కోరుకున్నారు.ఒకప్పుడు హుస్నాబాద్ నక్సల్ ప్రాంతం ,కమ్యూనిస్ట్ ప్రాంతం కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రాంతంగా మారిందని తెలిపారు.గత 50 సంవత్సరాల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్ల సంఖ్య పెరగలేదు..కానీ ఇప్పుడు అదనంగా మాత శిశు హాస్పిటల్ లో కలిసి 250 పడకలు వచ్చాయనీ హుస్నాబాద్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం నుండి ఆర్థిక విధ్వంసం ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నామని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్నామని తెలంగాణ అభివృద్ధి సంక్షేమంలో ముందుకు తీసుకుపోతున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం వ్యవసాయం కోసం లక్ష కోట్లు ఖర్చు చేసిందని 40 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాలో వేసిందని పేర్కొన్నారు. నెల రోజుల్లో సిద్ధిపేట జిల్లాలో ముఖ్యమంత్రి చేత ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆయిల్ ఫామ్ పంట వల్ల రైతులు ఆర్థికంగా స్థిరత్వం ఉంటుందని తెలిపారు.తెలంగాణ భూములు ఎడారి భూములు కాదని పంటలు పండే పుణ్యభూమి దక్కన్ పీఠభూమి గా అభివర్ణించారు.హార్టికల్చర్ పంటలు పండించాలని ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని పేర్కొన్నారు. హుస్నాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు.77 కోట్ల తో హుస్నాబాద్ నుండి సుందరగిరి వరకు ఫేజ్ 2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామన్నారు. సుందరగిరి నుండి కొత్తపల్లి వరకు 80 కోట్లతో నాలుగు వరుసల రహదారి కి వారం రోజుల్లో మంజూరు అవుతుందని ,దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అయ్యేలా చూస్తామన్నారు.9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా పూర్తి చేసి త్వరలోనే పంట పొలాలకు సాగు నీరు అందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలు కలలు కన్నా హుస్నాబాద్ అభివృద్ధికి మేము తమంత అండగా ఉంటామని హామీ ఇచ్చారు.సమావేశంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ హేమావతి ,అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రారంభమైన మొహరం (పీరిల) పండుగ వేడుకలు

జబ్బార్ ఖాన్
కమాన్ పూర్, పెద్దపల్లి జిల్లా..





తెలంగాణలో కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగల్లో ముఖ్యమైన మొహరం వేడుకలు. పది రోజులపాటు గ్రామీణ ప్రాంతాల్లో మసీదుల వద్ద హడావిడి ఉంటుంది. **ముఖ్యంగా ఈ పండుగ వివరాలు:** ముహర్రం నెల ఇస్లామిక్ క్యాలెండర్ లో మొదటి నెల, ఇది నూతన సంవత్సరం ప్రారంభాన్ని సూచిస్తుంది. ఈ నెలలో, ముఖ్యంగా 10వ రోజు అయిన 'ఆషూరా', ఇస్లామిక్ చరిత్రలో ప్రాముఖ్యత కలిగిన రోజు. షియా ముస్లింలు దీనిని కర్బలా యుద్ధంలో మరణించిన ఇమామ్ హుస్సేన్ మరియు అతని అనుచరుల జ్ఞాపకార్థం శోక దినంగా పాటిస్తారు. సున్నీ ముస్లింలు ఉపవాసం మరియు ప్రార్థనలతో ఈ నెలని పాటిస్తారు. ముహర్రం నెలని ఇస్లామిక్ ప్రపంచంలో పవిత్రమైనదిగా పరిగణిస్తారు, అయితే దీనిని పండుగలా కాకుండా, అమరవీరుల జ్ఞాపకార్థం జరుపుకుంటారు.

**ముఖ్యమైన విశేషాలు:** ఆషూరా: ముహర్రం 10వ రోజు, 'ఆషూరా', షియా ముస్లింలకు కర్బలా యుద్ధంలో అమరులైనవారి జ్ఞాపకార్థం ముఖ్యమైన రోజు.

**పీర్ల పండుగ:** తెలంగాణలో ముహర్రం నెలని 'పీర్ల పండుగ' అని కూడా పిలుస్తారు, దీనిలో హస్తాకృతిలో తయారు చేసిన పీర్లను ఊరేగిస్తారు.

**ఉపవాసం:** సున్నీ ముస్లింలు, ముఖ్యంగా ఆషూరా రోజున ఉపవాసం ఉంటారు. మూసా (మోషే) ఫరో నుండి రక్షించబడిన రోజుగా దీనిని స్మరిస్తారు. ప్రతిబింబం:ముస్లింలు ఈ నెలలో తమ చర్యలను ప్రతిబింబిస్తారు, క్షమాపణ కోరుకుంటారు మరియు తమ విశ్వాసానికి కట్టుబడి ఉంటారు. శోక ప్రకటన:షియా ముస్లింలు ఈ నెలలో మాతమ్ (శోక ప్రకటన) జరుపుకుంటారు .మరియు తమ దుఃఖాన్ని, భక్తిని వ్యక్తపరుస్తారు. ముహర్రం నెలను, "షహీద్ " (అమరవీరుల ) నెలగా వర్ణిస్తూ, పండుగలా కాకుండా, వర్ధంతిలా జరుపుకుంటారు. షియా ఇస్లాంలో ఈ ముహర్రం నెల, "ఆషూరా", కర్బలా యుద్ధంలో మరణించిన వారి జ్ఞాపకార్థం, శోక దినాలుగా గడుపుతారు. షియాలు మాతమ్ (శోక ప్రకటన) జరుపుతారు. మొహర్రం పండగ దినం కాదా..? మరేంటి దీని ప్రాముఖ్యత? మొహరం పండుగనే "పీర్ల పండుగ " అని కూడా అంటారు. పీర్ అంటే మహాత్ములు, ధర్మనిర్దేశకులు అని అర్థం. ధర్మ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీరులకు ప్రతీకగా హస్తాకృతి కలిగిన రూపాలను తయారు చేసి వాటిని అలంకరించి, ఊరేగించి, పూజించే వాటిని పీర్లు అని పిలుస్తారు. ముహర్రం అనేది ముస్లింలు తమ చర్యలను ప్రతిబింబించడానికి, క్షమాపణ కోరడానికి మరియు వారి విశ్వాసానికి తమ నిబద్ధతను పునరుద్ధరించడానికి ఒక అవకాశం. ... రంజాన్ తర్వాత ఇస్లామిక్ క్యాలెండర్‌లో ముహర్రం రెండవ పవిత్రమైన నెలగా పరిగణించబడుతుంది. .చరిత్ర, ప్రాముఖ్యత, పరిశీలన మరియు ప్రాముఖ్యత – అనువదించబడింది ı భారతదేశంలోని ముస్లిం సమాజం జరుపుకునే ముఖ్యమైన పండుగలలో ముహర్రం ఒకటి, ఇది ఇస్లామిక్ నూతన సంవత్సర ప్రారంభాన్ని సూచిస్తుంది . ... ప్రవక్త మూసా మరియు ఇశ్రాయేల్ సంతానం అల్లాహ్ ద్వారా ఫరో మరియు అతని సైన్యం నుండి విముక్తి పొందినప్పుడు జ్ఞాపకార్థంగా నూతన సంవత్సరం ప్రారంభాన్ని సూచించే రోజు అనువదించబడింది ı ముహర్రం అంటే "నిషిద్ధం", ఇది యుద్ధం నిషేధించబడిన నాలుగు పవిత్ర మాసాలలో ఒకటి అనే వాస్తవాన్ని సూచిస్తుంది. ఈ నెలను ముహర్రం–ఉల్–హరమ్ అని కూడా పిలుస్తారు మరియు దీనిని ప్రవక్త ముహమ్మద్ (స) 'అల్లాహ్ పవిత్ర మాసం'గా పేర్కొన్నారు. ముహర్రం 10వ తేదీ, అషురా, ఇస్లామిక్ క్యాలెండర్‌లో లోతైన ప్రాముఖ్యత కలిగిన రోజు, ఇది చారిత్రక జ్ఞాపకం, ఉపవాసం మరియు ఆధ్యాత్మిక ప్రతిబింబంతో గుర్తించబడుతుంది. 10వ ముహర్రం రోజున ఉపవాసం పాటించినా లేదా స్మారక ఆచారాలలో పాల్గొంటారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో 8వ రోజు చిన్న సరగతివేడుకలు నిర్వహిస్తారు అలాగే 9వ రోజు మటికీలు తీసి వీరిలకు సమర్పిస్తారు. పదవరోజు పెద్ద సరిగతి నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ పీర్లను అదేరోజు సాయంత్రం చెరువుల వద్దకు వెళ్లి శాంతింప చేస్తారు. దీంతో మొహరం నెల వేడుకలు ముగిస్తాయి

# చల్లంగా చూడు మహాలక్ష్మి తల్లి..!

**-మహాలక్ష్మి- తాతమ్మ గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించిన అభివృద్ధి కమిటీ**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ 16 కుల సంఘాల సభ్యుల అధ్వార్యంలో శుక్ర వారం మహలక్ష్మి,తాతమ్మ గ్రామ దేవత లకు మెక్కులను చెల్లించు కున్నారు. ఈసందర్భంగా గ్రామం లోని ప్రధాన రహదారులలో గంగపుత్ర సంఘం గోల్లెం వేయగా అమ్మవారి, తతమ్మ ల చిర సార తదితర వస్రాలు,పుజసామగ్రి ని ఎదుర్కొంటు వెళ్ళారు.పలు చోట్ల పోతరాజుల విన్యాసాలు అబురపరి చాయి.ఈకార్యక్ర మంలో గ్రామ అభి వృద్ధి కమిటీ అధ్యక్షులు గుమ్మల గంగన్న,ఉపధ్యక్షుడు దుంపెట మహేష్ ,కోశాధికారి పుప్పాల అశోక్,రెటర్ సందుపట్ల వేణుగోపాల్,నాయకులు అంకతి రాజన్న, దేశేట్టి రాజరెడ్డి, పెంట లింబద్రి,పోతరాజు శివరాజం, నాంపల్లి వెంకటాద్రి, అరె రమేష్, గుమ్మల నరేష్ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు కల్లెడ నరేంధర్ ,బెజ్జరపు శ్రీనివాస్, అరె మల్లయ్య,లంక సురేష్,అక్కపెల్లి రాజేం ధర్,మాలేపు రాకేష్,గోడిసెల వెంకటేష్, రెడ్డవేన రాజశేఖర్,బస రాజ మల్లు, పట్నం రాములు,అల్లెపు చిన్న నర్సయ్య, ఇజాపు రాజగంగారాం పోతరాజులు ముఖేష్,సంపత్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు

**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, జూన్ 27:**

మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రహరీ గోడ లేక పోవడం తో కళాశాల ప్రాంగణంలో సీసీ (క్లోజ్డ్ సర్క్యూట్) కెమెరాలను ఏర్పాటు చేశామని, దాంతో కళాశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను తిలకించడానికి ఈ కెమెరాలు ఎంతో దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కళాశాలలో మొత్తం ఏడు సీ సీ కెమెరాలను ఏర్పాటు చేశామని, వాటితో కళాశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను తిలకించడానికి వీలు కలుగుతుందన్నారు. కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది నిర్ణయాల మేరకు ఈ సీసీ కెమెరాలను కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు. ప్రిన్సిపాల్ ఛాంబర్, కంప్యూటర్ ల్యాబ్, కళాశాల ఆవరణ, వరండాతో పాటు కళాశాల బయట మరియు కళాశాల లోపల ఈ సీ సీ కెమెరాలను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు.ఈ కళాశాల ప్రాంగణంలో ప్రహరీ గోడ లేని కారణంగా రాత్రి,పగటి సమయా ల్లో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి మద్యాన్ని సేవించి, ఖాళీ బాటిళ్లను అక్కడే వదిలి వేస్తున్నారని, దాంతో కళాశాల ప్రాంగణమంతా అపరిశు భ్రతకు నిలయంగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



అంతేకాక ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తులతో పాటు పశువులు, గొర్రెలు, మేకలు వంటి జంతువులు మల, మూత్ర విసర్జన చేయడంతో కళాశాల దుర్గంధంగా తయారవుతుందని ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు.ఇక నుంచి కళాశాల ఆవరణలోకి అపరిచితులు ఎవరూ రాకూడదని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య హితవు పలికారు. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో- ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్ ఓ డి ఏ. మనోజ్ కుమార్, బోధనేతర సిబ్బంది బాబు, శ్రీనివాస్, లక్ష్మీ, లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 27 :** ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్,రాయపట్నం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయగా శుక్రవారం లబ్దిదారులు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో భూమి పూజ చేశారు.లబ్దిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజు, జగిత్యాల జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్ , యువజన కాంగ్రెస్ నాయకులు రందేని మోగిలి,ధర్మపురి మండల్ బీసీ సెల్ అధ్యక్షులు వొజ్జల లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు లింగాల హరీష్ గౌడ్ తిమ్మాపూర్ అంబెడ్కర్ యూవజన అధ్యక్షులు కుమ్మరి నవీన్, మోతె సత్తయ్య,కాళ్ళ రాజనర్సు, కదారి సంపత్ రెడ్డి, బండపెల్లి సత్తయ్య, అంజి, వెంకటేష్, దేవవరం,డేవిడ్, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మైనార్టీ స్కూల్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 27 :** కోరుట్ల పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను శుక్రవారం అడిషనల్ కలెక్టర్ లత, ఆర్డీవో జీవాకర్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ సి హెచ్. కృష్ణ చైతన్య ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలోని నిర్వహణ, విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, తరగతి గదుల పరిస్థితులు, పాఠశాల భవనం, మౌలిక వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కల్లూరు మోడల్ స్కూల్‌ను కూడా పరిశీలించి, జరుగుతున్న అభివృద్ధిని సమీక్షించారు. ఈ సందర్శనల ద్వారా ఉన్నతాధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై ప్రత్యక్షంగా సమీక్షించేందుకు, అవసరమైన మార్పులు సూచించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



## బాలుడి అదృశ్యం

**-ఆచూకి తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని వేడుకుంటున్న కుంటుబ సభ్యులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ములరాంపుర్ గ్రామంలో యువకుడు అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు ,కుంటుబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కందకురి శ్రీధర్–వనిత ల కుమారుడు కందుకూరి శ్రీకర్ (15)వేములకుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు వెలుతనని గురువారం ఉదయం 8: 30 సమయంలో శ్రీకర్ బ్లాక్ అండ్ వైట్ చెదరంగం టి షర్టు,నల్లని జిన్స్ ప్యాంట్ వేసుకుని ములరాంపుర్ నుండి బస్సులో వచ్చినట్లు విధ్యర్థులు వచ్చినట్లు కుంటుబ సభ్యులకు తెలిపారు.పాఠశాల ప్రారంభం నుండి శ్రీకర్ రావటం లేని ప్రాథనోపాధ్యడు కోదండపాణి తెలిపారు. శ్రీకర్ అచుకోసం బంధువులు, స్నేహితుల కు సమాచారం చేరవేసిన ఎక్కడ అచుకి దోరకక పోటం తో ఇబ్రహింపట్నం పోలిస్ స్టైషన్ లో బాలుడు అదృశ్యమైనట్లు శుక్రవారం పిర్యాదు చేసినట్లు తల్లి తండ్రులు తెలిపారు.శ్రీకర్ నాన్న కందకురి శ్రీధర్ 91332 41459,శ్రీకర్ అమ్మ కందుకురి వనిత (అంగన్వాడీ టీచర్ )97011 90360,శ్రీకర్ మామ పరికిపడ్ల సుధకర్ (ఆర్ ఎంపి) 99897 27248 లకు గాని స్థానిక పోలిస్ స్టైషన్ కు గాని సమాచారం అందించాలని పేర్కొన్నారు.

## కోరుట్ల మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి. రవీందర్



**చురకలు ప్రతినిధి, కోరుట్ల జూన్,27 :** కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా జి. రవీందర్ అధికారికంగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ని మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు ఘనంగా స్వాగతించారు.జి. రవీందర్ మాట్లాడుతూ కొరుట్ల పట్టణ అభివృద్ధికి 24 గంటలు శ్రమించి పనిచేస్తానని, ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించడమే నా ప్రాధాన్యతగా ఉంటుంద అని పట్టణ పరిశుభ్రత, మంచినీటి సరఫరా, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, డిపిఓ ప్రవీణ్ కుమార్, రెవెన్యూ అధికారి క్రాంతి, డి ఈ ఈ, ఏ ఈ .ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన గొల్లపల్లి ఎస్ఐ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,జూన్ 27 :** గొల్లపల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరిం చిన కృష్ణ సాగర్ రెడ్డి శు క్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ కు ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి పూల మొక్కను అందజేశారు.

## ఉత్తమ డాక్టర్‌గా ఎంపికైన ధర్మపురి వాసి




**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 27 :** ధర్మపురి పట్టణానికి చెందిన డాక్టర్ పిస్క తిరుపతి హైదరాబాద్ లో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో జనరల్ ఫిజిషియన్, డయాబెటలాజిస్ట్ గా సేవలు అందిస్తున్నారు. డాక్టర్ పిస్క తిరుపతి ఇటీవల హైదరాబాద్ నోవా హెూటల్ లో సుమన్ టీవీ నిర్వహించిన 2025 ఉత్తమ తెలంగాణ కాన్సెల్టెంట్ డాక్టరు గా ఎంపికయ్యారు. ధర్మపురి పుర ప్రముఖులు, పలువురు డా.తిరుపతిని అభినందించారు.

# ఎస్కెఎస్ఆర్ డైమండ్ జూబ్లీ వేడుకలకు ఏర్పాట్లు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 27 :** ఎస్కెఎస్ఆర్ డైమండ్ జూబ్లీ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో చదివిన ప్రముఖులు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కోరారు. ఎస్-ఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఏర్పాటై 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శు క్రవారం కళాశాల మొట్టమొదటి ప్రిన్సిపల్ వెలిచాల కొండల్ రావు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్-ఎస్ఆర్ డైమండ్ జూబ్లీ వేడుకలకు ఏర్పాట్లను చేయాలనిమాజీ వైస్ చాన్సలర్లు వీరారెడ్డి, భూమయ్య, యాదగిరి, విశ్రాంత ఆర్థికశాస్త్ర అధ్యాపకులు రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కమలాకర్రావులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను కోరారు. అనంతరం ఎస్ఎస్ఆర్ కళాశాలలో వారి అనుభావాలను గుర్తు చేసుకొని, కళాశాల గొప్పదనం గురించి ఎమ్మెల్యేకు వివరించారు. మాజీ ప్రధాని పి.వి. నర్సింహారావు సహకారంతో మాజీ ఎమ్మెల్యే లక్ష్మినర్సింహారావు కళాశాల అభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు. ఈ కళాశాల నుండి విద్యనభ్యసించిన మాజీ మంత్రులు గొడిసెల రాజేశం గౌడ్, సుద్దాల దేవయ్య, ఎమ్మెల్సీ ఎల్.రమణ, తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్, ప్రిన్సిపల్ కొండల్రావు తదితర ప్రముఖులు కూడా ఎమ్మెల్యేడా. సంజయ్కుమార్ మాట్లాడి డైమండ్ జూబ్లీ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, జూన్ 27 :** ప్రతి గ్రామంలో జూలై 7న ఎమ్మార్పీఎస్ జెండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జగిత్యాల ఇంచార్జి చెన్నూరి శ్రీనివాస్ మాదిగ అన్నారు. శుక్రవారం పట్టణం లో ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి, సీనియర్ నాయకులు మెట్ పల్లి ఇన్చార్జి చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె ను నిర్మించి ఎమ్మార్పీఎస్ జెండాను ఎగుర వేయాలని శ్రీనివాస్ కోరారు. పద్మ శ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో గుండె జబ్బుతో బాధపడుతున్న ఎంతో మంది చిన్నారులకు ఆరోగ్యశ్రీ పథకం సాధించి పెట్టిన ఘనత మందకృష్ణ మాదిగదని గుర్తు చేశారు.ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వృద్ధుల, వితంతుల, వికలాంగుల, కోసం ధర్నాలు, నిరాహార దీక్షలు, ఎన్నో ఉద్యమాలు చేసి పింఛన్ డబ్బులు అధికంగా పెంపుదలకై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించి పెట్టిన ఘనత ఎమ్మార్పీఎస్ దేనని శ్రీనివాస్ అన్నారు. ప్రజాస్వామ్యంలో అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం కోసం భారతదేశం లో మరింత సామాజానికి సేవ చేయ డం కోసమే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మరో పోరాటానికి శ్రీకారం చుట్టారని అన్నారు.నక్క సంజీవ్, శనిగారపు రమేష్, పొన్నాల ప్రవీణ్,రాజు, సంపత్, తరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, జూన్ 27 :** మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ ను శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల శిథిలా వ్యవస్థలో ఉందని, రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు కురిస్తే కూలిపోయే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే డా. సంజయ్ ఇటీవలే కరీంనగర్ లో జరిగిన సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు వివరించారు. స్పందించిన మంత్రి వెంటనే కలెక్టర్ కు తెలియజేసి మెట్ పల్లి పాఠశాలలో ఉన్న విద్యార్థులను వేరే ఏదైనా భవనంలోకి మార్చాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఈ స్కూల్ నూతన భవన నిర్మాణానికి కోటి రూపాయలు ఇవ్వాలని ఎమ్మెల్యే డా. సంజయ్ బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ దామోదర్ రావుకు విన్నవించగా వెంటనే స్పందించిన ఎంపీ రూ.40 లక్షలు మంజూరు చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే పాఠశాలల సందర్శించి వెంటనే పాఠశాల భవనాన్ని కూల్చివేయాలని, త్వరలో నూతన భవన నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని స్కూల్ యాజమాన్యానికి వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, ఎమ్మార్వో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మోహన్, ఎంఈఓ చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన నియామకం





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 27 :** రాష్ట్ర కో - ఆర్డినేటర్ గా జగిత్యాల సీనియర్ న్యాయవాది ఎస్వీ.సుబ్రమణ్య శర్మ, రాష్ట్ర టీపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి, జగిత్యాల టీపిసిసి లీగల్ సెల్ జిల్లా చెర్మన్ గా మొహమ్మద్ సలీంలను నియమించారు. కేంద్ర, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అదేశాలను అనుసరించి కాంగ్రెస్ పార్టీ బలోపితానికి న్యాయ విభాగం అంశాలను దృష్టిలో ఉంచుకొని రాష్టంలో లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ ఆర్టిఐ డిపార్ట్మెంట్ టీపిసిసి సభ్యులను రాష్ట్ర కో - ఆర్డినేటర్ లను జిల్లా చెర్మన్ లను నియమిస్తునట్టు నియామక పత్రాలతో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ కో - ఆర్డినరల్ లు జిల్లా చెర్మన్ లు జిల్లా లీగల్ సెల్ న్యాయవాదులు టీపిసిసి రాష్ట్ర లీగల్ సెల్ ఆదేశాలను అనుసరంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి కృషి చేయాలనీ వారి బాధ్యతలను నిర్వహించాలని ఆయన తెలియజేశారు. నియామక పత్రాలను నిజామాబాద్ పార్లమెంట్ కో - ఆర్డినేటర్ గుంటి జగదీశ్వర్ నియామక పత్రాలను అందిస్తారని ఆయన తెలియజేశారు.

## తైక్వాండో పోటీల్లో చిన్నారుల ప్రతిభ



**చురకలు విలేకరి, మెట్పల్లి, జూన్ 27 :** చిన్నారులకు శారీరక శిక్షణ మాత్రమే కాకుండా మానసిక మరియు ఆధ్యాత్మిక అభివృద్ధికి కూడా ఎంతో ప్రాధాన్యతనిస్తున్న జాతీయస్థాయి తైక్వాండో పోటీలో కోరుట్ల,మెట్ పల్లీ చిన్నారులు చాంపియన్స్ గా నిలిచి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోనీ హరిద్వార్ లో ఇటీవలే జరిగిన జూనియర్,సబ్ జూనియర్ క్యూర్గీ జాతీయస్థాయి తైక్వాండో పోటీలో కొండ్రా ధన్విన్,బెజ్జరపు సాన్విత్,అకోజి దేవన్ష్ లు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో సర్టిఫికెట్ సాధించినట్లు జాతీయ కోచ్,క్లబ్ వ్యవస్థాపకులు నావనంది రమేష్ తెలిపారు.చిన్న వయసులో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన చాంపియన్స్ చిన్నారులను తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ సభ్యులు, పలువురు అభినందించారు.

## మెట్పల్లి డివిజనల్ ఇంజనీర్గా మధుసూదన్




**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూన్ 27 :** గత సంవత్సరకాలంగా ఖాళీగా నున్న మెట్ పల్లి విద్యుత్ డివిజన్ లో డివిజనల్ ఇంజనీర్ గా జి. మధుసూదన్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.నూతన డీఈ మదుసూదన్ ను అభినందిస్తూ ఇంజనీర్లు, అకౌంట్స్ అధికారులు, పలు కార్మిక సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మధుసూదన్ డీఈ మాట్లాడుతూ మెట్ పల్లి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడానికి వినియోగదారులు , రైతులకు పారదర్శక సేవలు అందించడానికి అందరు ఉద్యోగుల సహకారం కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఈ గంగారాం, ఏడీఈ లు మనోహర్, రఘుపతి, ఏఈలు, సబ్ ఇంజనీర్లు, కార్మిక సంఘాల నాయకులు రాజవీరు, లక్ష్మణ్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణం నిలిపివేయాలని వినతి



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 27 :** ధర్మపురి పట్టణంలోని పదవ వార్డులో నిర్మిస్తున్న జియో సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపి వేయాలని పదవ వార్డు వాసులు ధర్మపురి మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్ కు వినతి పత్రం సమర్పించారు.సెల్ టవర్ తో రేడియేషన్ తో ఇబ్బందులు కలుగుతాయని నిర్మాణం వెంటనే ఆపాలని కోరారు. సంగి శేఖర్,సంగి ఆనంద్, ఓడ్నాల రాజన్న, గుర్రాల రాజేందర్,బుస ప్రవీణ్,అప్పాల శివ, వార్డు మహిళలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బిజెపి రచ్చబండ కార్యక్రమం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 27 :** బిజెపి రాష్ట్ర, జిల్లా శాఖ ఆదేశాల మేరకు ధర్మపురి అసెంబ్లీ నియోజక వర్గ పరిధి వెలగటూర్ మండలం జగదేవు పేట, కిషనరావు పేట గ్రామాల్లో శుక్రవారం మండల బిజెపి ఆధ్వ ర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 11 సంవత్సరాల సుపరిపాలన అందించిన సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా 11 మొక్కలను నాటారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చట్టాలు 370 ఆర్టికల్, అయోధ్య రామ మందిరం,



త్రిబుల్ తలాక్, చంద్రయాన్ టు విజయవంతం,పెహెల్గం ఉగ్ర దాడికి ప్రతి చర్యగా ఆపరేషన్ సింధూరం విజయవంతమైన విషయాలను ప్రజలకు వివరించారు.ఉచిత రేషన్ బియ్యం, పీఎం కిసాన్, ఉపాధి హామీ, వీధి దీపాలు, రైతు వేదికలు, స్మశాన వాటిక లు, సీసీ రోడ్లు, స్వచ్ఛభారత్ లో భాగంగా మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు,విద్యాపరంగా ఉద్యోగ పరంగా ఉపాధి పరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన విషయాలను వివరించారు.ఈ రచ్చబండ కార్యక్రమం మండల బిజెపి అధ్యక్షులు గోపతి జనార్ధన్‌లో జరుగగా, పార్టీ సీనియర్ నాయకులు పారువెల్లి జీవన్ రావు, గడ్డం మల్లారెడ్డి, వెన్నం తిరుపతిరెడ్డి, గడ్డం తిరుపతి రెడ్డి, దేశ్ముఖ, శాతర్ల సుమన్, వనపర్తి శంకరయ్య, గురువా రెడ్డి, బిసవేణి హరీష్ గౌడ్, సంఘ వెంకటగిరి, జక్కుల మహేష్, దుంపటి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికే పొలంబాట

**చురకలు ప్రతినిధి, జగిత్యాల జూన్ 27 :** రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారుల పొలం బాట కార్యక్రమాన్ని చేపడుతు న్నామని ,వంగిన పోల్‌లను,లూజ్‌లైన్‌లను సరి చేస్తున్నామని,మధ్య స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ కె.గంగారం అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడు తూ తీగల మధ్య అవసరం ఉన్న చోట స్పేసర్స్ పెడుతున్నామని,ఇప్పటివరకు పొలంబాట కార్యక్రమం ద్వారా వంగిన పోల్‌లు 327,లూజ్‌లైన్లు 570 ,తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెలు 64,మార్చినామని తెలిపారు.రైతులకు మరింత మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామని,వారి సమస్యల పరిష్కార ద్యేయంగా పొలం బాట కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందన్నారు.రైతులకు విద్యుత్ ప్రమాదలపట్ల అవగహన కల్పిస్తున్నామని అన్నారు. విద్యుత్‌పట్ల జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.కరెంటు మోటార్లను కాని,పైపులను కాని,ఫుట్ వాల్వులను కాని ఏమర పాటుతో తాకకూడదన్నారు.వ్యవసాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయాలని, విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయని తెలిపారు.దీనితో పాటుగా విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు లేకుండా మెరుగైన సరఫరా అందించడానికి వ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్లు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని అన్నారు. కెపాసిటర్లు పెట్టుకోవడం వలన మోటార్ల జీవిత కాలం పెరుగుతుందని,లో వోల్టేజి సమస్య ఉండదన్నారు. కెపాసిటర్లు అమర్చడం వలన రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫాక్టర్ మెరుగు పడి ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు. ఒకవేళ ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్ అయితే వ్యవసాయదారులు వెంటనే 1912 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఆ ఫిర్యాదు సమాచారం వెంటనే వెబ్ అప్లికేషన్ ద్వారా సంబంధిత అధికారి మొబైల్ యాప్‌కు వెళ్తుందన్నారు.సదరు అధికారి ఆ ట్రాన్స్ఫార్మర్ ను చెక్ చేసి ఫెయిల్ అయ్యిందని నిర్ధారించుకొని వెంటనే ఫెయిల్ అయ్యిందని యాప్ లో నమోదుచేస్తే సంబంధిత ఎస్పీఎం షెడ్ అధికారికి ఆ సమాచారం వెళుతుంది.ఆ తర్వాత ఎస్పీఎం షెడ్ అధికారి వెంటనే మరొక ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేసి ఆ అధికారికి ట్రాన్స్ఫార్మర్ ను తీసుకు వెళ్ళవలసిందిగా సమాచారం యాప్ లో నమోదు చేయడంతో ఆ సమాచారం వెళ్తుందన్నారు.ఆ ట్రాన్స్ఫార్మర్‌ను ఫెయిల్ అయిన చోట ఏర్పాటు చేయడం తో ఫిర్యాదు చేసిన రైతుకు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మెసేజ్ వెళ్తుందని, ఇలా త్వరిత గతిన ట్రాన్స్ఫార్మర్‌లను మార్చడం వలన రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ఒకవేళ48 గంటలు దాటి ఆలస్యం జరుగుతుందని గుర్తిస్తే పై అధికారులు వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు జరిగేటట్లు చేస్తారని అన్నారు.రైతులందరూ తప్పకుండ 1912 కి ఫోన్ చేసి తమ సమస్యను తెలపాలని కోరుతున్నారు. రైతులు, వినియోగదారులు విద్యుత్ శాఖకు తెలపకుండా కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, కాబట్టి 24/7 అందుబాటులో ఉండే విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించి పనులను చేసుకోవాలని కోరుతున్నారు .

# కరీంనగర్‌లో ట్రాఫిక్ సమస్యలపై సమీక్ష

## - 243 సైలెన్సర్లు ధ్వంసం

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 27 :** కరీంనగర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ట్రాఫిక్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో డ్రంక్ అండ్ డ్రైవ్ అమలు చేసే విధానం, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారి వాహనాలను సురక్షిత కస్టడీలోకి తీసుకోవడం,కోర్టులో హాజరుపరిచి నిందితులకు జరిమా నాలు,శిక్షలు పడేలా తీసుకుంటున్న చర్యలపై ఆయన ఆరా తీశారు. అంతేకాకుండా, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిని గుర్తించి ఫోటోల ద్వారా ఈ-చలాన్‌లు విధించడం వంటి అంశాలపై కూడా చర్చించారు.మోటార్ సైకిల్



సైలెన్సర్‌లను మార్చి అధిక శబ్దాన్నిచ్చే సైలెన్సర్‌లను బిగించి శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్న వారిని గుర్తించి, శుక్రవారం నాడు పోలీస్ కమీషనర్ సమక్షంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రోడ్డు రోలర్ సహాయంతో 243 సైలెన్సర్‌లను ధ్వంసం చేసినట్లు తెలిపారు.నగరంలో పార్కింగ్ సమస్య ఉందని, దానిని అధిగమించేందుకు మున్సిపల్ అధికారులతో చర్చించి తగిన ప్రదేశాలను గుర్తించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని కమీషనర్ వెల్లడించారు.కరీంనగర్‌లో నేటి నుండి సీసీటీవీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల పర్యవేక్షణ జరుగుతోందని ఆయన చెప్పారు. ముఖ్యమైన ట్రాఫిక్ ఉల్లంఘనలైన ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్, సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్, రాంగ్-సైడ్ డ్రైవింగ్, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగం/ర్యాష్ డ్రైవింగ్ వంటి నిబంధనలలో దేనినైనా ఉల్లంఘించిన వాహనదారులకు ట్రాఫిక్ చలాన్‌లు జారీ చేయబడతాయని కమీషనర్ హెచ్చరించారు.అందువల్ల, కరీంనగర్ నగర పౌరులు మరియు వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించి పోలీసులకు సహకరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



## నూతన ఎస్ఈని సన్మానించిన ఉద్యోగులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 27 :** జిల్లా ట్రాన్స్కో ఎస్ఈగా బాధ్యతలు చేపట్టిన బి.సుదర్శన్ ను శుక్రవారం జగిత్యాల జిల్లా ఐఎన్టియూసి అధ్యకులు, విద్యుత్ శాఖ 327 యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంజీ నాయిక్ ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జగిత్యాల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శంకర్, రాజమల్లు, బాలు వేణుగోపాల్ రెడ్డి,ప్రసాద్, ప్రకాశ్, ప్రమోద్ సుమన్ ఉద్యోగ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో పాల్గొన్న సుజిత్ రావు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూన్ 27 :** మెట్ పల్లి లో జరుగుతున్న జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు మరియు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్.వారితో పాటు మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, మిట్టపల్లి మహేష్,మొగిలి రాజేందర్,కోరే రాజ్ కుమార్,ముద్దం ప్రశాంత్,మజ్జు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎస్ఈ బి. సుదర్శనం




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 27 :** టీజీ ఎన్పీడీసీఎల్ లో జరిగిన బదిలీల్లో భాగంగా ప్రస్తుత జిల్లా ఎస్ ఈ సాలియా నిర్మల్ జిల్లాకి బదిలీ కాగా, నిర్మల్ జిల్లా నుండి బదిలీ పై వచ్చిన బి. సుదర్శనం జగిత్యాల జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ గా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా నూతన సూపరింటెండింగ్ ఇంజనీర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లాలోని విద్యుత్ అధికారులు , ఉద్యోగులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. నిర్మల్ జిల్లాకు బదిలీపై వెళ్ళిన సాలియా నాయక్ ను ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు.

## దుర్గామాతకు 108 కమలాలతో పుష్పార్చాన, ఓడిబియ్యం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 27 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ దుర్గామాతకు 108 కమలాలతో మహిళలు పుష్పార్చాన చేశారు.వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామంలోని చెరువు కుంటలు నిండి పాడిపంట పిల్లా జెల్లా ను సల్లంగా చూడాలని అదేవిధంగా ఎల్లారెడ్డిపేట ప్రధాన రహదారి పైన జరుగుతున్నటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని శ్రీ దుర్గామాత అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేసి అమ్మ వారిని చూడ ముచ్చటగా ఆలంకరించి ఓడి బియ్యం సమర్పించుకున్నారు.ఈ పూజా కార్యక్రమంలో మహిళలు దుంపెన స్రవంతి, సద్ది నిర్మల , దమ్మ గౌని వనిత, మమత,వీణా, బాలవ్వ ప్రేమల, లత, లక్ష్మి, నిర్మాల, స్రవంతి దుంపెన రమేష్, నంది కిషన్ పర్షరాములు గౌడ్,బండారి బాల్ రెడ్డిలు పాల్గొని శ్రీ దుర్గా మాత ను దర్శించుకున్నారు.

# డాక్టర్ భూమ్ రెడ్డి గారికి పద్మశ్రీ ఇవ్వాలి

**-గాండ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కం సంపత్ కుటుంబానికి అండగా ఉంటాను**

**-తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 27 :** ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం కరీంనగర్ పట్టణంలో పర్యటించారు. వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆమె పరామర్శించారు ముందుగా జాగృతి నాయకులు జాడి శ్రీనివాస్ నివాసానికి వెళ్ళారు అక్కడ బిసి సంఘాల నాయకులతో మరియు జాగృతి సభ్యులతో కలిసారు అనంతరం డాక్టర్ భుంరెడ్డి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం గండ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కం సంపత్ ఇటీవల మరణించారు వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు బిసి సంఘాల చాలా చురుకుగా సంపత్ పాల్గొన్నారని వారి కుటుంబానికి అండగా ఉంటాను అని వారు అన్నారు అదేవిధంగా డాక్టర్ భుంరెడ్డి నివాసం మాట్లాడుతూ తెలంగాణ లోనే మొట్టమొదటి జనరల్ సర్జన్, కరీంనగర్ కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ భూంరెడ్డి గారికి పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు.ఇటీవల మరణించిన డాక్టర్ భూంరెడ్డి కుటుంబ సభ్యులను కవిత శుక్రవారం కరీంనగర్ లోని వారి నివాసంలో పరామర్శించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ సుధ, డాక్టర్ రామ, డాక్టర్ రవీందర్ రెడ్డితో కలిసి మీడియా తో మాట్లాడారు. దేశ మొదటి ప్రధాని నెహ్రూ గారికి ఢిల్లీ ఎయిమ్స్ లో చికిత్స చేసిన డాక్టర్ భూమ్ రెడ్డి విదేశాలకు వెళ్లే అవకాశాలు వచ్చినా వదులుకొని కరీంనగర్ వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. అందుకే ఆయనను పేదల డాక్టర్ అంటారని తెలిపారు. వైద్య రంగానికి ఎన్నో సేవలు అందించిన డాక్టర్ భూమ్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించుకోవాలన్నారు.కరీంనగర్ వైద్య పితామహుడిగా భూమ్ రెడ్డికి పేరు ఉందన్నారు.ఆయన కరీంనగర్ కే ఒక ల్యాండ్ మార్క్ ఆయన పేరు తెచ్చుకు న్నారని అన్నారు.ఆనాడు మారుమూల ప్రాంతంగా ఉన్న కరీంనగర్ లో యురాలజీ, న్యూరో సర్జరీ సేవలను ఆయన అందుబాటు లోకి తెచ్చారని అన్నారు. కరీంనగర్ ప్రాంత విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తేవడానికి చల్మెడ వైద్య కళాశాల స్థాపణలోనూ కీలకంగా వ్యవహరించారని అన్నారు. రేకుర్తి కంటి ఆస్పత్రి, సుశ్రుత క్యాన్సర్ హాస్పిటల్ స్థాపనలో కీలకంగా వ్యవహరించారని తెలిపారు.రెడ్ క్రాస్ సొసైటీ, ఐఎంఏ లోనూ విశిష్ట సేవలు అందించారని అన్నారు. వైద్యరంగంలో ఆయన సాగించిన కృషికి అనేక గోల్డ్ మెడల్స్ అందుకున్నారని తెలిపారు. డాక్టర్ భూం రెడ్డికి పద్మశ్రీ అవార్డు ఇప్పించడానికి స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని కోరారు.వారి వెంట జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు దవ వసంత, బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్, జాగృతి నాయకులు జాడి శ్రీనివాస్, తానిపర్తి తిరుపతి రావు, పొన్నం అనిల్ గౌడ్, బిసి సంఘం నాయకులు వారాల శ్రీనివాస్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యం యాదవ్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు కనకయ్య, గంటల రేణుకా, సత్తు సంతోష్, ఉయ్యాల విష్ణు తదితరులు ఉన్నారు

# ఆడెపు మహేందర్ మృతికి "టిడబ్ల్యూజెఎఫ్" సంతాపం

**-హన్స్ ఇండియా పత్రిక వరంగల్ బ్యూరో చీఫ్‌గా ఆడెపు మహేందర్ సుపరిచితుడు**

**-కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మహేందర్ గుండె పోటుతో మృతిచెందటం బాధాకరం**




**చురకలు ప్రతినిధి, హనుమకొండ జూన్ 27 :** మొన్నటికి మొన్న దత్తురెడ్డి అకాలమరణం మరువకముందే మరో సీనియర్ జర్నలిస్టు హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ (55) గురువారం గుండె పోటుతో మృతి చెందటం జర్నలిస్టు సమూహాన్ని శోకసంద్రంలో ముంచింది. ఆడెపు మహేందర్ మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్)బొక్క దయాసాగర్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తోపాటు హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతూ తుదిశ్వాస విడువటం బాధాకరం. ఆడెపు మహేందర్ హన్స్ ఇండియా దిన పత్రికలో గత పది హేను సంవత్సరాలుగా ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్ గా కొనసాగుతు జర్నలిస్టు సమూహాతో పాటు ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడిగా ఉన్నారు. ఆయన స్వస్థలం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్. తనదైన శైలిలో అనేక పరిశోధనాత్మక కథనాలు రాశారు. హైదరాబాద్, ఖమ్మం జిల్లాలో జర్నలిస్ట్ గా పని చేశారు. ఆయన మృతికి టిడబ్ల్యూజెఎఫ్ సంతాపం ప్రకటిస్తు, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# 29న మాదిగల ఆత్మీయ సమ్మేళనం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 27 :** మాదిగ అఫిషియల్, అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో అన్ని మాదిగ సంఘాలని కలుపుకుని తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఏడుగురు మాదిగ ఎమ్మెల్యేలకు ఈనెల 29న కరీంనగర్ ఏఎంఆర్ ఉన్నతి కన్వెన్షన్ అల్గునూర్ లో ఘనంగా సన్మానం చేయనున్నట్లు మాదిగ సంఘాల నాయకులు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సమస్త మాదిగలు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున సన్మాన మహోత్సవానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాదిగ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఆసంపల్లి నాగరాజు, ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర భాద్యులు మామిడిపల్లి బాపయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఈర్ల సురేందర్ మాట్లాడుతూ ఇది గొప్ప నిర్ణయం అని దీనికి అన్ని సంఘాల బాధ్యులు సహకరించాలని కోరారు. మహనీయుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బొంకూరు కైలాసం, అక్కపాక తిరుపతి, కల్లెపల్లి అశోక్, కుక్క శ్రవణ్, బొంకూరి శ్రీధర్, శ్రీనివాస్, నరేందర్, కుక్క అశోక్, బచ్చలి రాజయ్య, తదితరులు హాజరై ప్రసంగించారు.

# ప్రచూరణ కర్త పేరు ఊరు లేకుండానే యదేచ్ఛగా కరపత్రాల పంపిణి


రేవంత్.. నువ్వు రైతులకు రైతు భరోసా
ఒక్కో ఎకరానికి బాకీ పడ్డది

| | |
|---|---|
| 1 ఎకరానికి | - రూ. 17,500 |
| 2 ఎకరాలకు | - రూ. 35,000 |
| 3 ఎకరాలకు | - రూ. 52 ,500 |
| 4 ఎకరాలకు | - రూ. 70,000 |
| 5 ఎకరాలకు | - రూ. 87,500 |
| 6 ఎకరాలకు | - రూ. 1,05,000 |
| 7 ఎకరాలకు | - రూ. 1,22,500 |

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 27 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రచూరణ కర్త పేరు ఊరు ఎలాంటి అడ్రస్ లేని కరపత్రాలు యదేచ్ఛగా పంపిణి చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారిని హేళనగా రేవంత్ నువ్వు రైతులకు ఒక్కో ఎకరానికి పడ్డంది ఒక ఎకరానికి 17500, రెండు ఎకరాలకు 35000, మూడు ఎకరాలకు 52,500, నాలుగు ఎకరాలకు 70000, ఐదు ఎకరాలకు 87500 ఆరు ఎకరాలకు 1,05000, ఏడు ఎకరాలకు 1,22,500 రూపాయలు.రైతులకు బాకీ పడ్డావని ముద్రించిన కరపత్రాలను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వివిధ హోటల్స్ దుకాణాలలో ప్రచూరణ కర్త పేరు ఊరు అడ్రస్ లేని కరపత్రాలను కొందరు వ్యక్తులు పంపిణీ చేశారని గ్రామస్తుల ద్వారా తెలిసింది.ఈ కరపత్రాలను బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారే పంపిణి చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు.ఈ కరపత్రాలను ముద్రించిన ప్రచూరణ కర్త పేరు ఊరు ఆడ్రాస్ లేని కరపత్రాలను పంచిన వ్యక్తులను గుర్తించి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్గా అవకాశం ఇవ్వండి


**-గాండ్ల మోహన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 27 :** కమాన్ పూర్ వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తనకు అవకాశం ఇవ్వాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. సెంటినరీ కాలనీ లో జరిగిన సమావేశంలో ఆయన అధిష్టానం ఆదేశాల మేరకు నిర్వహించిన సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు మరియు రాష్ట్ర వక్ బోర్డు చైర్మన్ అస్మతుల్లా ఖాన్ మరియు జిల్లా పరిశీలకులు సంగీతం శ్రీనివాస్ కు తన బయోడేటా పార్టీ సమావేశంలో అందించారు. గడిచిన పదేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ ప్రతిపక్షంలో ఉన్న తాను అందర్నీ కలుపుకొని కార్యదర్శిగా ఉండి పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను ప్రస్తుత ఐటీ శాఖ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఇచ్చిన కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగిందని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు నియోజకవర్గస్థాయి నాయకులు ఎన్నో ఇబ్బందులకు గురి చేసినప్పటికీ పార్టీకి అండగా ఉండి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను నిర్వహించి మండలంలో పార్టీని మొదటి స్థానంలో నిలపడానికి కృషి ప్రయత్నం చేశానని పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగిందని ఆయన అన్నారు. గతంలో పార్టీ ఓడిపోయినప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు అన్ని రకాల పదవులు అనుభవించి ఆర్థికంగా బలపడిన తర్వాత పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని ఆరోపించారు. తాను వ్యక్తిగతంగా అందరితో కలుపుగోలుగా ఉంటారు కాబట్టి అవకాశం ఇవ్వాలని కోరారు.

# ఎస్సై రమాకాంత్ ట్రాన్స్ఫర్

**-ఎల్లారెడ్డిపేటకు ఇద్దరు ఎస్ఐలు...రాహుల్ రెడ్డి, మోతిరామ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 27 :** ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌కు ట్రాన్స్ఫర్ అయ్యారు.నూతనంగా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌కు ఇద్దరు ఎస్ఐలు బదిలీపై వచ్చారు.ఫ్రెష్ బ్యాచ్ నుండి రాహుల్ రెడ్డి ని రుద్రంగి ఎస్ఐ విధులు నిర్వహించిన మోతి రామ్ ను ఎస్సైగా అప్పేట్మెంట్ చేశారు.అదేవిధంగా ఎల్లారెడ్డిపేట ఎస్సై రామాకాంత్ గారిని గంభీరావుపేటకు అటాచ్ ఎస్సైగా బదిలీ చేసినట్లు సమాచారం.

# తీహార్ జైలులో చిప్ప కూడు తిన్నా ఇంకా తెలుసుకోలేదా..?

**-కవిత బిర్యాని స్టోరీపై నిప్పులు చెరిగిన "అక్కపాక"**
**-అక్కపాక తిరుపతి. టిడిపి మాజీ అధ్యక్షులు**




చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 27 : భారత దేశంలో ఒక పరిపాలనా దక్షులుడిగా పేరు గాంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి తెలంగాణ జాగృతి మహిళా నాయకురాలు కవితకు లేదని టీడీపీ పెద్దపెల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు అక్క పాక తిరుపతి విమర్శించారు. బనకచర్ల వ్యవహారంపై స్పందిస్తూ మాట్లాడిన కవిత వ్యాఖ్యలపై అక్కపాక తిరుపతి ఆగ్రహం వ్యక్తం చేశారు.లిక్కర్ దందాలో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో నెలల తరబడి చిప్పకూడు తిన్న కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై విమర్శలకు దిగడం అవివేకం అన్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద నీటిని పట్టుకుని, రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ తాజా ప్రభుత్వ నిర్ణయం ద్వారా పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు పరిపాలనా శక్తిని అందిస్తూ, రాష్ట్రం జలస్వావలంబన దిశగా ముందడుగు వేసేందుకు ఉపక్రమించిన నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయంగా జరుగుతున్న విమర్శ, ప్రతి విమర్శలు ప్రజలకు సముచితంగా తెలిసే ఆస్కారం ఉండాలన్నారు. దీనిపై అర్థవంతమైన చర్చ జరగాలని అక్కపాక కోరారు. ఇవేమీ పట్టించుకోకుండా మనది మంగళవారం..మందిది సోమ వారం అన్నట్లు బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు గాడి తప్పుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యాని తినిపించి దీనిపై అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం లేదన్న కవిత విమర్శలు సరికావని స్పష్టం చేశారు. కేంద్ర జలశక్తి వనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు కూడా ఫిర్యాదులు చేశారని దీనిపై సమాలోచనలు జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వంతో పాటు అదే విధంగా న్యాయస్థానాలు కూడా ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటాయని ఇవన్నీ పెట్టుకొని బనకచర్లపై రాజకీయంగా లబ్ది పొందేదుకు కవిత మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదమని అన్నారు."కదలని బొమ్మకు కవితలు చెప్పినా..మారని మనిషికి నీతులు చెప్పినా ఒకటేనని" ఆ విషయం కవిత విషయంలో రూఢీ అవుతుందని ఎద్దేవా చేశారు. చంద్ర బాబు నాయుడుని విమర్శించే ముందు కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సమాజంలో లిక్కర్ చిచ్చు పెట్టిన కవిత సొంత కుటుంబాన్ని కూడా వదలకుండా చిచ్చు పెట్టి అటు పార్టీలో ఇటు సమాజంలో ప్రకంపనలు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు. రాయలసీమను రతనాలసీమగా మార్చుతామని చెప్పింది కవిత తండ్రి కేసిఆర్ కాదా? అని ప్రశ్నించారు. రోజా ఇంటికి కెసిఆర్ ఆయన సతీమణితో పాటు కూతురు కవిత వెళ్ళి చాపల పులుసు తినలేదా అని అక్కపాక తిరుపతి ప్రశ్నించారు. ఆంధ్ర పర్యటనలో ఆనాడు చేసిన వాగ్దానాలు హామీలు మరిచిపోయారా ? అని వాటికి సంబంధించిన మీడియా క్లిప్పింగ్స్ తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.మీ తండ్రి కెసిఆర్ పరిపాలన విధ్వంసం గురించి మాట్లాడవా..?మీ తండ్రి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి కవిత మాట్లాడితే బాగుంటుందని అక్కపాక తిరుపతి డిమాండ్ చేశారు. కాళేశ్వరం అక్రమాలపై కెసిఆర్, మీ బావ హరీష్ రావుల తీరుపై నోరు విప్పితే బాగుంటుందని కోరారు. అదేవిధంగా కవిత సోదరులు కేటీఆర్ ఈ ఫార్ములా రేస్, డ్రగ్స్ దందా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కవిత స్పందిస్తే ప్రజలు హర్షిస్తారని పేర్కొన్నారు.లిక్కర్ దందాలో తీహార్ జైలులో చిప్పకూడు తిని హైదరాబాద్ బిర్యానీ రుచి గురించి మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గత పదేళ్ళ విధ్వంసం చేసి అన్ని విధాల రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టిన మీ తండ్రి కేసీఆర్ పాలన గురించి ఎన్నో కథలు చెప్పవచ్చని ప్రజలు ఇంకా చెప్పుకుంటున్నారని అక్కపాక తిరుపతి విమర్శలు గుప్పించారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పాఠాలు నేర్చుకుని మీ తండ్రి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని, ఇదే పార్టీ నుండి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని పార్టీ ఎందరికో రాజకీయ భిక్ష పెట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ సెంటిమెంట్ పేరిట అధికారంలోకి వచ్చి అనేక కుంభకోణాలు చేసిన కుటుంబానికి అంతకు మించి ఏం తెలుస్తుందని కవితను ఉద్దేశించి విమర్శించారు.సమావేశంలో పాల్గొన్న పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షుడు కొప్పుల మురళి ప్రధాన కార్యదర్శి పెర్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రసమయి బాలకిషన్ నోరు అదుపులో పెట్టుకో

**-కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్**




చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 27 : ఇందిరమ్మ ఇండ్ల పైన మానకొండూరు నియోజకవర్గం అభివృద్ధి పైన రసమయి బాలకిషన్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాపాలనలో మానకొండూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక రసమయి బాలకిషన్ ఒక పిచ్చి పట్టిన వ్యక్తిలా వ్యవహరిస్తున్నారని, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారి మీద, కాంగ్రెస్ పార్టీ మీద నిరాధారమైన ఆరోపణలను చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని ప్రతి నియోజక వర్గానికి మొదటి విడత గా 3500 మంజూరు చేశారని దాదాపుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ముఖ్యంగా మానకొండూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పనులు ప్రారంభించారని, దమ్ముంటే నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం చూపించాలని సవాల్ విసిరారు.కవ్వంపల్లి సత్యనారాయణ గారికి ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక రసమయి బాలకిషన్ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఆయన ఆరోపిస్తున్న దాని ప్రకారం ఎక్కడైనా లబ్ధిదారుల వద్ద డబ్బులు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్టు నిరూపిస్తే రాజకీయాలనుంచి తప్పుకుంటామని లేని పక్షంలో రసమయి బాలకిషన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం 16 నెలల కాలంలో మానకొండూరు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాతగా మారి అక్కడి ప్రజల మన్ననలు చూరగొంటున్న వ్యక్తి మంత్రి అయ్యే అవకాశానికి దగ్గరగా వెళ్తే అది జీర్ణించుకోలేని రసమయి బాలకిషన్ వ్యంగ్యంగా మాట్లాడుతూ వ్యక్తి ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యవహరిస్తున్నాడని తాను ఎమ్మెల్యేగా ఉన్న పది సంవత్సరాల కాలంలో మంత్రి కాదు కదా కనీసం రసమయి కి అప్పటి మంత్రులు అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దళితుల దగ్గర కమిషన్లు తీసుకొని దళిత బంధు ఇచ్చిన వ్యక్తి, దళితుల మీద అక్రమ కేసులు పెట్టించిన వ్యక్తి, దళిత జాతి బిడ్డనని చెప్పు కోవడం సిగ్గుచేటని అన్నారు. మానకొండూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి ముఖ్యంగా రోడ్లు,సుడానిధు లతో జరుగుతున్న సుందరీకరణ పనులు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కళాశాల, టెక్నికల్ సెంటర్,SDF నిధులతో జరుగుతున్న అభివృద్ధి ఇవేవీ రసమయి బాలకిషన్ కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రసమయి బాలకిషన్ దుకాణం బంద్ అయిందని మానకొండూరు నియోజకవర్గ ప్రజలు ఆయనను పట్టించుకునే పరిస్థితిలో లేరని ఒక మతిభ్రమించిన వ్యక్తిగా ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని ఇకమీదట ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని తీవ్రంగా మండిపడ్డారు.. గతంలో సాంస్కృతిక సారథి చైర్మన్ గా తెలంగాణ కోసం గజ్జ కట్టి పాటలు పాడిన కళాకారుల దగ్గర డబ్బులు తీసుకొని ఉద్యోగాలు ఇప్పించిన చరిత్ర రసమయి బాలకిషన్దని అలాంటి వ్యక్తి కవ్వంపల్లి గారి మీద ఆరోపణలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న రాజమల్లయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల వాసు, జిల్లా కన్వీనర్లు హస్తపురం రమేష్ , జుంజుపల్లి వివేక్ ,కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మీసాల సాయిలు, దుబ్బాసి కుమార్ ,మెరుగు సంపత్ , అంజయ్య, దావా ప్రభాకర్ ఎస్సీ సెల్ నాయకులు సముద్రాల అజయ్, ములకల కవిత, తిట్ల ఈశ్వర్, తంగేళ్ల కిరణ్, మంద మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ద్వారా తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తాం

**-నైన్స్ క్లాస్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి**



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 27 : కమాన్ పూర్ మండలంలోని పలు గ్రామాల్లో తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని కమాన్ పూర్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు కమాన్ పూర్ గ్రామపంచాయతీ కి 100 విద్యుత్ దీపాలను మరియు హోల్డర్లను గ్రామ కార్యదర్శి మారుతికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా ఆపద వచ్చిన సమయంలో మా లైన్స్ క్లబ్ అందుకు ఆదుకుంటామని పేర్కొన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో తమ వంతుగా జూలపల్లి 100 కమాన్ పూర్ 100 విద్యుత్ బల్బులను అందించడం జరిగిందని పేర్కొన్నారు.ఈసందర్భంగా లైన్స్ క్లబ్ సభ్యులకు అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డికి నల్లవెల్లి శంకర్పు గ్రామ కార్యదర్శి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్ మచ్చగిరి రాము, లయన్ బొజ్జ రాజాసాగర్,లయన్ జబ్బార్ ఖాన్, లయన్ బండ సాయి శంకర్, సిబ్బంది మేడకొని శ్రీనివాస్, నల్లెల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్



చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 27 : పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.సప్తగిరి కాలనిలోని కోదండ రామాలయం పక్కన సప్తగిరి కాలని కమ్యూనిటీ భవన నిర్మాణానికి పది లక్షలు కేటాయించి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.కిసాన్ నగర్ లోని క్రిస్టియన్ స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి పది లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక నాయకుల మరియు ప్రజల కోరిక మేరకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నామని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి ఒకవైపు సంక్షేమం ఒకవైపు కొనసాగుతోందని రాబోయే రోజుల్లో ఇంకా నిధులు వెచ్చించి ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి,దిండిగాల మహేష్, తుమ్మల రమేష్ రెడ్డి,గౌతమ్ రావు,రామయ్య, కేశవరెడ్డి,రాజిరెడ్డి పాల్గొన్నారు.

## పీడీఎస్ రైసుతో పట్టుబడిన ఇరువురి అరెస్టు

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 27 : తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు ప్రతినెల పంపిణీ చేస్తున్న పీడీఎస్ రైసును ప్రజల వద్ద నుండి తక్కువ ధరకు కొనుక్కొని ఎక్కువ దొరకు రైస్ మిల్లులో అమ్ముతున్న కామారెడ్డి జిల్లా మాచారెడ్డి, మండలం భవానిపేట గ్రామానికి చెందిన భుక్యా నరేందర్ s/o మోతిరాం బానోతు మోహన్ s/o రవీందర్లను పట్టుకొని అరెస్టు చేసినట్లు గంభీరావు పేట ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు ముస్తాఫానగర్ గ్రామాల్లో తిరుగుతూ ప్రజల వద్ద నుండి టీవీఎస్ ఎక్సెల్ పై సంచుల్లో తీసుకొని కామారెడ్డికి ఎక్కువ ధరకు అమ్మటానికి పిడిఎస్ రైస్ తీసుకు వెళుతుండగా ముస్తఫా నగర్ శివారులో ఈరోజు అనగా తేదీ 27.06.2025 రోజున ఉదయం 10 గంటలకు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పోలీస్ కానిస్టేబుల్స్ శీను,కరీం వీరిని టీవీఎస్ ఎక్సెల్ రెండు బైకులను ఐదు క్వింటాళ్ల పిడి ఎస్ రైస్ (మొత్తం సరఫరా చేసిన ప్రజా పంపిణీ బియ్యం) తో యుక్తంగా పట్టుకొని కేసు నమోదు చేసి అనంతరం వీరిద్దరిని రిమాండ్ చేశారు.

### మరణించిన ఏసీటీవో

# ముస్తాఖ్ కుమారునికి ఉద్యోగం ఇవ్వండి

### మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్



**చురకలు విలేఖరి, హుజురాబాద్, జూన్, 27:** 317 జీవో ద్వారా ఖమ్మం నుండి నిజామాబాద్ జిల్లా బోధన్ వాణిజపనుల శాఖ కార్యాలయానికి ఏ సి టి ఓ గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత కొన్ని నెలలుగా పనిచేస్తూ ఆకస్మిక అనారోగ్యానికి గురి అయి మృతి చెందిన ఎసిటిఓ మహమ్మద్ ముస్తాక్ కుటుంబంలో నుండి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వరంగల్ వాణిజ్య పనుల శాఖ నోడల్ జాయింట్ కమిషనర్ శశిధరచారికి తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఏ సి టి ఓ మహమ్మద్ ముస్తాక్ కుటుంబ సభ్యులకు తీసుకొని ఈరోజు వరంగల్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ శశిధరచారికి కలిసి ఒక రిప్రజెంటేషన్ టి సి టి ఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అందజేసినారు ఈ సందర్భంగా వరంగల్ జేసి శశిధరచారి మాట్లాడుతూ ఏ సి టి ఓ మొహమ్మద్ ముస్తా కౌ కుటుంబంలో నుండి వారి యొక్క అబ్బాయికి ఉద్యోగం ఇవ్వడానికి నా వంతు నేను ప్రయత్నం చేస్తాను అని జెసి శశిధరచారి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు హామీ ఇచ్చారు

### ప్రధాన రహదారుల్లో

# విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయండి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 27.** సింగరేణి కార్మికులకు వీలుగా వెళ్లేందుకు ప్రధాన రహదారుల్లో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని పన్నూరు తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ పటేల్ ఆర్ జి 3 జిఎంకు వినతిపత్రం సమర్పించారు.రామగిరి మండలం సెంటేనరి కాలనీ లోని సింగరేణి అర్జీ-3 ఏరియా జిఎం కార్యాలయం లో జిఎం నరేంద్ర సుధాకార్ రావు ని మర్యాదపూర్వకంగా కలసి పన్నూరు గ్రామ పంచాయతి పరిధిలోని ఓసీపీ 2 పి ఓ ఆఫీస్ నుండి జి ఎం ఆఫీస్ వరకు ఉన్న సింగరేణి సంబంధించిన 33 కె.వి విద్యుత్తు లైన్ మరియు ఫిల్టర్ బెడ్ కీ వెళ్లే మంచి నీటి సరఫరా లైన్స్ వల్ల పన్నూర్ గ్రామం లో నూతనంగా గృహ నిర్మాణం చేసుకునే వాళ్ళకి తరుచు నీటి ఫైపు లైన్స్ లికేజీ కావడం వలన మరియు 33 కె.వి విద్యుత్ లైన్స్ పట్టా ల్యాండ్ లో ఉండటం వలన పన్నూరు గ్రామం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు కావున వారి యందు తయాతలచి విధ్యుత్ మరియు మంచి నీటి సరఫరా చేసే పైపు లైన్ వేరే మార్గాన వాటిని వేయగలరని అదే విదంగా పన్నూర్ సెంటర్ నుండి ఏ ఎల్ పి మైన్ వరకు మరియు మార్కెట్ సెంటర్ నుండి ఓసీపీ 1 సిహెచ్ పి వరకు పాడైన స్ట్రీట్ లైన్ ఏర్పాటు చేయగలని పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ వినతి పత్రం సమర్పించారు.

### ప్రజల సౌకర్యార్థమే

# ప్రధాన రహదారులు ఏర్పాటు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మల్హార్ )జూన్ 27.:** భూపాలపల్లి నుండి తూండ్ల వరకు 4 కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మించనున్న రహదారి నిర్మాణం వల్ల ప్రజలకు దూరా భారం తగ్గుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మలహర్ మండలం కిషన్ రావు పల్లి నుండి భూపాలపల్లి వన్ ఇంక్లైన్ వరకు 4.70 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, తాడిచర్ల లో 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన చిల్డర్న్ పార్కును ప్రారంభించారు.

# వాణిజ్య పన్నుల శాఖలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి



**చురకలు విలేఖరి, హుజురాబాద్, జూన్, 27:** తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్య పనుల శాఖలో ఏడు సంవత్సరాల నుండి ఒకటే ప్రాంతంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లకు వెంటనే బదిలీలను చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ కమిషనర్ కే హరిత దృష్టికి తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లాల టిసిటిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గోపి కిషోర్ ప్రవీణ్ కుమార్ జి ప్రభాకర్ జగదీశ్వర్ మహమ్మద్ అయూబ్ ముప్పిడి ప్రసన్న కరుణ రాధిక కవిత వినోద్ బి రమేష్ మహేష్ ఆధ్వర్యంలో ఒక వినతి పత్రం వాణిజ్య పనుల శాఖ కమిషనర్ కే హరితకు అందజేసిన సందర్భంగా కమీషనర్ కే హరిత మాట్లాడుతూ మీ ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్ నుండి సిటీ ఓ వరకు వెంటనే ప్రమోషన్లను కూడా ఇవ్వాలని వాణిజ్య పనుల శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులలో కూడా వెంటనే కింది స్థాయి ఉద్యోగుల నుండి పై స్థాయి ఉద్యోగుల వరకు ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. ఇదే సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ నోడల్ జాయింట్ కమిషనర్ శశిధర్ చారి దృష్టికి గతంలో 317 జీవో ద్వారా ఖమ్మం జిల్లా నుండి నిజామాబాద్ జిల్లా బోధన్ సిటిఓ కార్యాలయానికి బదిలీపై వెళ్లిన ఎసిటిఓ మహమ్మద్ ముస్తాక్ అక్కడ పని చేస్తూ అనారోగ్యానికి గురి అయ్యి మృతి చెందిన మహమ్మద్ ముస్తాక్ కుటుంబ సభ్యుల నుండి అతని కుమారునికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం వెంటనే కల్పించాలని మరణించిన ఎసిటిఓ మహమ్మద్ ముస్తాక్ కుటుంబ సభ్యులకు తీసుకుని వెళ్లి వరంగల్ ఉమ్మడి జిల్లాల డిసి శశిధర్ చారికి కలిసి ఒక రిప్రజెంటేషన్ మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు తీసుకొని విజ్ఞప్తి చేయగా వరంగల్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ శశిధరచారి మరణించిన మహమ్మద్ ముస్తాక్ ఏ సి టి ఓ కుటుంబంలో నుండి ఒకరికి ఉద్యోగం కల్పిస్తానని వరంగల్ డిసి శశిధరచారి హామీ ఇచ్చారు

# దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

**-రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 27.:** దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం మంథని నియోజకవర్గంలోని మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలీం కో సంస్థ ద్వారా అందిస్తున్న దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, ఇతర ఉపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో రాణించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దివ్యాన్గులకు అవసరమైన ఉపకరణాలను అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. రాష్ట్రప్రభుత్వం దివ్యాంగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దివ్యాంగుల సంక్షేమానికి అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. మహదేవ్ పూర్ మండలంలో సుమారు 200 మంది దివ్యాంగులను గుర్తించడం జరిగిందని వారిలో మొదటి విడతలో 50 మంది దివ్యాంగులకు వివిధ రకాలైన బ్యాటరీ ట్రై సైకిళ్ళు, సాధారణ ట్రై సైకిళ్ళు, వినికిడి పరికరాలు, చేతి కర్రలు, స్టాండ్ లు వారి వారి వైకల్యాన్ని బట్టి అందిస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామని ఇల్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అతి త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి ఒకొక్క హామీని నెరవేరుస్తున్నామని తెలిపారు. అనంతరం మహదేవ్ పూర్ మండలానికి చెందిన 89 మంది లబ్ధిదారులకు సుమారు 90 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన డా బి.ఆర్ అంబేద్కర్ చిల్డ్రన్ పార్క్ ను రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లతో కలిసి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, సీడీపిఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాటారం) జూన్ 27.** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రారంభించి, సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ప్రాథమిక పాఠశాలలకు సిఎస్ఆర్ నిధుల ద్వారా విద్యార్థుల కోసం 600 డ్యూయల్ డెస్క్ బెంచీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలకు కావలసిన అవసరాలు గురించి మంత్రి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తయారు చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా రెండు జతల బట్టలు, పుస్తకాలు, అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచేం దుకు మొట్టమొదటి సారిగా కాటారం మండలం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను, ఉపాధ్యాయులను సంక్రాంతి, దసరా సెలవుల్లో హైదరాబాద్, ఢిల్లీ లాంటి నగరాలకు తీసుకువెళ్ళే కార్యక్రమం చేపడతామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలను తలదన్నేలా విద్యార్థులు విద్యను అభ్యసించాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇంగ్లీషులో మాట్లాడాలని చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. జిల్లా, మండల స్థాయి విద్యా శాఖ అధికారులు ప్రతి పాఠశాలను పరిశీలించాలని కాటారాం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల అధ్యాపకులు కోరిన విధంగా ప్రహరీ గోడ పునర్నిర్మాణం, సైన్స్ ల్యాబ్ కెమికల్స్ ను అందిస్తామని అన్నారు. లైబ్రరీ లో పుస్తకాలు, బెంచీలు, కంప్యూటర్లను సమకురుస్తామన్నారు.